RNI NO APTEL/2012/53127 TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక The Voice of Telangana



## కాంట్రాక్ట్ కార్మికుల ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు




కొత్తగూడెం సింగరేణి (తెలంగాణ వాణి)

సింగరేణి కొత్తగూడెం కార్పొరేట్ ఏరియా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కాంట్రాక్ట్ కార్మికులు ఘనంగా మేడే జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు శుక్రవారం నాడు నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సరీ, బంగ్లోస్, ట్రాన్స్పోర్ట్, హెడ్ ఆఫీస్ తదితర పని ప్రదేశాలలో ఏఐటీయూసీ జెండా ఆవిష్కరణలను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ మేడే అమరవీరుల స్ఫూర్తితో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాడాలని పిలుపునిచ్చారు. ఐక్యంగా లేబర్ కోడ్ లను తిప్పి కొట్టాలని, కార్మిక చట్టాలను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కనీస వేతనాలను నిర్ణయించకుండా కాలయాపన చేయడం సరికాదని, తక్షణమే కనీస వేతనాల జీవోలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సింగరేణి యాజమాన్యం కాంట్రాక్ట్ కార్మికుల హక్కులను హరించి వేస్తుందని వ్యాఖ్యానించారు. అంతేగాక పెండింగ్ లో ఉన్న అనేక సమస్యల పరిష్కారానికి పోరాటాలే ద్వారానే సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ సెంట్రల్ సెక్రటరీ వంగా వెంకట్, బ్రాంచ్ కార్యదర్శి ఎస్వీరమణమూర్తి, ఉపాధ్యక్షులు కే డబ్ల్యూ కిష్టాఫర్, అసిస్టెంట్ సెక్రటరీ ఎస్ రాము, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రీజియన్ సెక్రెటరీ యర్రగాని కృష్ణయ్య, నాయకులు ఎం చంద్రశేఖర్, జై మధుకుమార్ ,కృష్ణకుమారి, రాము, సిహెచ్ శ్రీను,రంజిత్, చుక్కయ్య, భాస్కర్, వెంకటేశ్వర్లు, రాజేష్, సుజాత, అనసూర్య, శివ, సుశీల, శ్రీను, వినోదు, సరోజ ,రంజిత్, లక్ష్మీనారాయణ, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## చికాగో వీరుల త్యాగఫలం కార్మిక వర్గానికి దిక్సూచి

- 44 చట్టాలను నాలుగు కోడ్లుగా మార్చడం శ్రమశక్తిని దోచుకోవడమే

- కార్మిక వర్గం ఐక్య పోరాటాల ద్వారానే హక్కులను కాపాడుకోవాలి

-కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి

-మేడే స్ఫూర్తితో నూతన పోరాటాలకు సిద్ధం కావాలి

- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా





కొత్తగూడెం (తెలంగాణ వాణి)

చికాగో వీరుల త్యాగఫలం ప్రపంచ కార్మిక వర్గానికి దిక్సూచి అని, నాడు ఎనిమిది గంటల పనిదినం కోసం ప్రాణాలర్పించిన వారి స్ఫూర్తితో హక్కుల రక్షణకు సమరశీల పోరాటాలు సాగించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా పిలుపునిచ్చారు. ప్రపంచ కార్మికుల దినోత్సవం 141వ మేడే ఉత్సవాలు శుక్రవారం సిపిఐ, ఏఐటీయూసీ, అనుబంధ ప్రజా, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ప్రధాన కూడళ్లు, హమాలీ అడ్డలు, ఆటో స్టాండ్‌లు, భవన నిర్మాణ కార్మిక క్షేత్రాలు, యూనియన్, పార్టీ కార్యాలయాలు, గ్రామపంచాయతీ కార్యాలయాల్లో సాబీర్ పాషా ఎర్రజెండాను ఎగురవేసి కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పోస్టాఫీసు సెంటర్లో నిర్వహించిన భారీ ప్రదర్శన నిర్వహించారు. జెండావిష్కరణల అనంతరం జరిగిన సభల్లో సాబీర్ పాషా మాట్లాడుతూ కేంద్రంలోని పాలకులు కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తూ కార్మిక చట్టాలను నీరుగారుస్తున్నారని మండిపడ్డారు. దశాబ్దాల పోరాటాల ద్వారా సాధించుకున్న 44 కార్మిక చట్టాలను 4 కోడ్లుగా మార్చి కార్మికులను బానిసలుగా మారుస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం చేయడం దేశ ప్రయోజనాలకు విఘాతమని, ఈ దుర్మార్గపు విధానాలపై కార్మికులు ఐక్యంగా పోరాడాలని కోరారు. మేడే స్ఫూర్తితో అన్యాయమైన విధానాలను ఎదిరించి, పని భద్రత, కనీస వేతనాల సాధన కోసం మరో పోరాట దశకు కార్మిక వర్గం సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. జిల్లా వ్యాపితంగా 723 కేంద్రాల్లో మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించి చికాగో అమరవీరుల త్యాగాలు గుర్తుచేసుకున్నామని, కార్మికవర్గ పోరాటాలకు ఈ ఉత్సవాలు దోహదపడతాయన్నారు. కార్యక్రమాల్లో సిపిఐ జిల్లా నాయకులు దుర్గరాసి వెంకటేశ్వర్లు, వాసిరెడ్డి మురళి, కందుల భాస్కర్, కంచర్ల జమలయ్య, గెద్దాడు నగేష్, ఎస్ కె ఫహీమ్, కె రత్నకుమారి, భూక్యా శ్రీనివాస్, నేరెళ్ల రమేష్, రాంచందర్, పొలమూరి శ్రీనివాస్, భాగం మాధవరావు, యూసుఫ్, పిడుగు శ్రీనివాస్, ధనలక్ష్మి, కూరపాటి సుధాకర్, ధర్మరాజు, జహీర్, షాహీన్, మద్దాల హరిత, దాసరి శ్రీనివాస్, అస్మత్, ఏ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## శేషగిరి నగర్‌లో ఘనంగా మేడే ఉత్సవాలు

పతాకావిష్కరణ చేసిన సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ భాష



లక్ష్మీదేవిపల్లి (తెలంగాణ వాణి)

లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని శేషగిరినగర్ గ్రామంలో మే డే ఉత్సవాలు శుక్రవారం ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా , టౌన్ కార్యదర్శి కంచర్ల జమలయ్య జెండా ఆవిష్కరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నేరెళ్ల రమేష్, కరిష రత్నకుమారి, మేదిని లక్ష్మి, శేషగిరి నగర్ గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ రామ్ రెడ్డి, వార్డు నెంబర్లు ధర్మ,, రాములు, సిపిఐ నాయకులు సిద్దారపు శ్రీను, జవిద్ , జహీర్, శివ,రేణిగుంట్ల లక్ష్మి, మదనమ్మ, శాంతి, సునీత, బుజ్జమ్మ, దేవి, విజయ, కడియాలమ్మ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మేడే స్ఫూర్తితో కార్మిక హక్కుల రక్షణకై పోరాటం

లేబర్ కోడ్‌లు కార్మికుల మెడకు ఉరితాళ్ళు

సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు





కొత్తగూడెం (తెలంగాణ వాణి)

మేడే స్ఫూర్తితో పోరాడి సాధించుకున్న కార్మికుల హక్కుల రక్షణకై మరో పోరాటానికి సిద్ధం కావాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా కొత్తగూడెంలో పలు చోట్ల జెండా విష్కరణలు జరిపిన అనంతరం సిపిఎం కార్యాలయం వద్ద జెండావిష్కరణ కార్యక్రమాన్ని మేడే సభను నిర్వహించారు. ముందుగా కార్యాలయం పై మచ్చ వెంకటేశ్వర్లు అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూట నలబై సంవత్సరాల క్రితం కార్మికలోకం కదంతొక్కి ఎనిమిది గంటల పని దినాన్ని సాధించుకుందని, వారి త్యాగాలకు, పోరాటాలకు చిహ్నం మేడే అని ఆయన తెలియజేశారు. 140 ఏళ్ల క్రితం ఎనిమిది గంటల పని విధానం కావాలని కార్మిక లోకం పోరాడి ప్రాణ త్యాగాలు చేసి ఎనిమిది గంటల పని విధానంతో పాటు కార్మికులకు హక్కులు సాధించి పెట్టారని ఆయన గుర్తు చేశారు. కానీ నేడు అధికారంలో ఉన్న కేంద్ర ప్రభుత్వం మేడే స్ఫూర్తిని దెబ్బతీసి తిరిగి మళ్ళీ కార్మికులను కట్టు బానిసలుగా చేసే లేబర్ కోడ్లు తీసుకొచ్చి కార్మిక చట్టాలను రద్దు చేసిందని ఆయన ధ్వజమెత్తారు. కార్మిక చట్టాల రద్దు వలన కార్మికుల గొంతు నొక్కే కుట్రలు సాగించడమే అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్లు కార్మికుల మెడకు ఉరితాళ్లు వంటివని ఆయన అన్నారు. కేరళలో ఉన్న వామపక్ష ప్రభుత్వ మాత్రమే తమ రాష్ట్రంలో పని గంటల పెంపును అమలు చేయమని, లేబర్ కోడులను అమలు చేయమని తీర్మానం చేసిందన్నారు. కానీ మన రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ విధానాలకు తలొగ్గి ఈ రాష్ట్రంలో 10 గంటల పని విధానాన్ని తీసుకొచ్చారని ఆయన ఆరోపించారు. కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కుల సాధనకై తిరిగి మరో చికాగో పోరాటానికి కార్మిక వర్గం సన్నద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. వామపక్షాల పాలనలో భూతల స్వర్గాన్ని తలపించే విధంగా సంక్షేమాన్ని, అభివృద్ధిని చేసి చూపించామన్నారు. అనేక అడ్డంకులు ఎదురైనా మార్క్స్-ఏంగెల్స్ మౌలిక సిద్ధాంతానికి అనుగుణంగా పాలన సాగించామని, వారి ఆశయాల అమలుకు నిరంతరం శ్రమించామన్నారు. ప్రస్తుత కాలంలో వామపక్షాలకు బలం తగ్గినా..ఆదరణ తగ్గలేదని పేర్కొన్నారు. ప్రస్తుత రాజకీయ పరిణమాలు సామ్రాజ్యవాద పతనానికి దారి తీస్తున్నాయని అందుకు నిదర్శనమన్నారు. అలాగే అమెరికా-ఇజ్రాయిల్ వైఖరే కారణమన్నారు. గత కొంత కాలంగా సాగినా ఇరాన్-అమెరికా యుద్ధంలో ట్రంప్ ప్రపంచ వ్యాప్తంగా అపఖ్యాతి మూటకట్టుకున్నారని ఎద్దేవా చేశారు. కానీ మోడీ ట్రంప్‌కు బానిసగా వ్యవహరిస్తున్నారని మండి పడ్డారు. అంతేకాకుండా కుటీల రాజకీయాలతో ప్రజాస్వామ్యాన్ని అవమానపరుస్తున్నారని, ఈడీ, ఐటీ, సీబీఐ వంటి కేంద్ర దర్యాప్తు సంస్థలను ఉసిగొల్పి అనైతికంగా ఆప్ ఎంపీలను బీజేపీలోకి ఆహ్వానించారని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర కార్యదర్శి బి మధు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కి బాలరాజు జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్ నాయకులు నందిపాటి రమేష్ జనుమాల నగేష్ సూరం ఐలయ్య ఎస్ లక్ష్మి ఆలేటి శ్రీను కే హెచ్ ప్రసాద్ రాజారావు వై వెంకటేశ్వరరావు ఎమ్మెస్ ప్రకాష్ సుదర్శన్ సమ్మయ్య లింగయ్య నాగకృష్ణ దుర్గమ్మ బాలకృష్ణ రాములు రఘు తదితరులు పాల్గొన్నారు.

## కలం కార్మికులే సమాజానికి దిక్సూచి

పనిగంటలకు అతీతంగా ప్రజాసేవలో నిత్యం అంకితభావం

మే డే సందర్భంగా (కలం కార్మికులు) జర్నలిస్టులకు శుభాకాంక్షలు

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి రాజశేఖర్







ఖమ్మం (తెలంగాణ వాణి)

సమాజానికి కళ్లు చెవుల్లా నిలిచే జర్నలిస్టులు పనిగంటలకతీతంగా ప్రజాహితానికి అంకితమై సేవలందిస్తున్నారని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్- బీ - 2843) రాష్ట్ర కార్యదర్శి రాజశేఖర్ పేర్కొన్నారు. మే డే దినోత్సవం సందర్భంగా ఖమ్మం ప్రెస్ క్లబ్‌లో శుక్రవారం టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు సయ్యద్ ఖదీర్ అధ్యక్షతన నిర్వహించిన వేడుకలు గౌరవప్రదంగా, ఉత్సాహభరితంగా సాగాయి. ముందుగా జర్నలిస్టు అమరవీరులకు రెండు నిమిషాలు మౌనం పాటించి, వారి త్యాగాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర నాయకులు రాజశేఖర్ మాట్లాడుతూ.. జర్నలిజం అనేది కేవలం ఒక వృత్తి మాత్రమే కాదు, అది ఒక బాధ్యత, ఒక త్యాగం, ఒక నిరంతర యజ్ఞమని పేర్కొన్నారు. సాధారణ కార్మికులకు ఎనిమిది గంటల పని పరిమితి ఉన్నప్పటికీ, జర్నలిస్టులకు మాత్రం సమయం అనే పరిమితి ఉండదన్నారు. అర్ధరాత్రి ఆపరాత్రి అనే తేడా లేకుండా, ఆసుపత్రిలో బాధిత కుటుంబంతో ఉన్నా, సంఘటన స్థలంలో ఉన్నా.. ప్రజల కోసం ఎప్పుడైనా సిద్ధంగా ఉండాల్సిన వృత్తి జర్నలిజమని స్పష్టం చేశారు. కలం కార్మికులు సమాజానికి దిశానిర్దేశం చేసే శక్తిగా నిలుస్తారని, వారి కృషి లేకపోతే ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరుకోవడంలో ఆలస్యం జరుగుతుందని తెలిపారు. నిజాలను వెలుగులోకి తీసుకురావడంలో జర్నలిస్టుల పాత్ర అపారమని, వారి అంకితభావం సమాజ అభివృద్ధికి పునాది అని కొనియాడారు. అయితే, ఇంతటి సేవలందిస్తున్న జర్నలిస్టులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తగిన జీతాలు లేకపోవడం, అక్రిడిటేషన్ కార్డుల ఆలస్యం, ఇండ్ల స్థలాల లేమి, హెల్త్ కార్డుల అవసరం, పిల్లలకు ఉచిత విద్య, వృద్ధాప్యంలో భద్రత కోసం పెన్షన్లు ఇలాంటి కీలక అంశాలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మే డే సందర్భంగా జర్నలిస్టులు ఐక్యంగా ముందుకు సాగితేనే తమ హక్కులను సాధించగలరని, ఐక్యతే వారి అసలైన బలం అని పిలుపునిచ్చారు. కలం శక్తి ఒకటైతే సమాజాన్ని మారుస్తుందనే విశ్వాసంతో అందరూ ఒకే వేదికపై నిలబడాలని సూచించారు. కలం కార్మికుల ఐక్యతే వారి బలం, వారి సేవే సమాజానికి వెలుగని అన్నారు.

### మధుసూధన్‌కు టీడబ్ల్యూజేఎఫ్ నివాళి

రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సీపీఆర్ఓ మధుసూదన్ ... జర్నలిస్టుగా ఖమ్మం జిల్లాలో అనేక సేవలందించారని, వారి అకాల మరణం జర్నలిస్టు లోకాన్ని కలచివేచిందని, మధుసూదన్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ సందర్భంగా మధుసూదన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దువ్వా సాగర్, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దగ్గుపాటి మాధవరావు, అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు మధుశ్రీ, అర్షద్, జిల్లా నాయకులు షేక్ జానీ పాషా, గరిడేపల్లి వెంకటేశ్వర్లు, టిబివిజిఏ అధ్యక్షులు ఫయాజ్, సెక్రటరీ గణేష్, కొమిరె నాగేశ్వరరావు, కె. కిరణ్, గోపీ, కొరకొప్పుల రాంబాబు, షకీల్, గోపాలకృష్ణ, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం ఏరియాలో ఏఐటీయూసీ ఘనంగా మేడే వేడుకలు

- శ్రమ శక్తి అవార్డులు బహుకరించిన ఐటీసీ నాయకులు

కొత్తగూడెం సింగరేణి (తెలంగాణ వాణి)



సింగరేణి కొత్తగూడెం ఏరియాలో శుక్రవారం ఏఐటియుసి ఆధ్వర్యంలో మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. మే డే సందర్భంగా ఆర్‌సిహెచ్‌పి, సివిల్, పివికే-5 నందు ఉత్తమ కార్మికులను సన్మానించి, శ్రమశక్తి అవార్డులు బహుకరించిన ఎఐటియుసి నాయకులు. కొత్తగూడెం ఏరియాలోని అన్ని మైన్స్, డిపార్ట్మెంట్స్ లో 141వ అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని గుర్తింపు కార్మిక సంఘం ఎఐటియుసి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి వి. మల్లికార్జున్ రావు మాట్లాడుతూ ముందుగా కార్మికులకు మే డే శుభాకాంక్షలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 44 లేబర్ చట్టాలను 4 కోడ్లుగా విభజించి కార్మిక హక్కులను హరించే విధానాన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్నదని విమర్శించారు. అలాగే 1886లో అమెరికాలోని చికాగో నగరంలో 8 గంటల పనిదినం కోసం కార్మికులు చేసిన చారిత్రాత్మక పోరాటాన్ని, వారి త్యాగాలను స్మరించుకుని వివరించారు. ఆ కార్మికుల రక్త తర్పణంతో ఎగిరిన ఎర్రజెండా ప్రపంచ కార్మిక వర్గానికి స్ఫూర్తిగా నిలిచిందని తెలిపారు. కార్మిక హక్కులను హరించాలని చూస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఎండగట్టే విధంగా ఎఐటియుసి యూనియన్ ఇచ్చే పిలుపుకు కార్మికులంతా ఏకమవాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ఆర్‌సిహెచ్‌పి, సివిల్, పివికే-5 గనులలో ఎఐటియుసి ఆధ్వర్యంలో ఉత్తమ కార్మికులను ఎంపిక చేసి వారిని సన్మానించి "శ్రమశక్తి అవార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి వీరస్వామి, సహాయ కార్యదర్శి గట్టయ్య, వైస్ ప్రెసిడెంట్ కత్తెర్ల రాములు, ఆఫీస్ బ్యారర్స్ సందబోయిన శ్రీనివాస్, ఎస్. నాగేశ్వరరావు, గుమ్మడి వీరయ్య,పిట్ కార్యదర్శులు భూక్యా రమేష్, మధుకృష్ణ, ఏం ఆర్ కే ప్రసాద్, కమల్, సీనియర్ నాయకులు సురేందర్, సాయి పవన్, మురళి, బండి వెంకటరమణ, కొవ్వూరి రాజేశ్వరరావు, గంగారం,మెంగెన్రవి ,కోటి,జోసెఫ్,ఏసుపదం,మండల రాజేశ్వరరావు, రమేష్, స్వదీప్, దేవసింగ్,ఇరప కృష్ణ, మహేందర్, రామచందర్, అవినాష్, వినయ్, సాగర్, అప్పారావు, కరుణాకర్,భాను ప్రసాద్, కోటయ్య ,అంకంరవి, పాల్గొన్నారు.

